సాంప్రదాయాలు సంక్రాంతికి ప్రతీక

విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

మర్రిపూడి, జనవరి 15(ఆంధ్రప్రభ): గ్రామాలలో రంగవల్లుల పోటీలు హరి దాసులు గంగిరెద్దులు రావడంవంటి సాంప్రదాయాలు సంక్రాంతికి ప్రతీక ని ముగ్గుల పోటీల న్యాయ నిర్ణేతలు స్థానిక సీనియర్ ఉపాధ్యాయురా లు బి లీలావతి, గండ్రకోట లక్ష్మి, బారూరి.ప్రవల్లిక లు అన్నారు.స్థానిక పడమట బజారులోని రామాలయం వద్ద వైఎస్ఆర్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినముగ్గుల పోటీలో ఈదుమూడి ఉదయశ్రీ ప్రథమ బహుమతి గెలుచుకోగా, రెండవ బహుమతి ఇనుకొల్లు సంధ్య దక్కించుకున్నదని,మూడో బహుమతి ఇనుకొల్లు పూజిత సాధించారని చెప్పారు. స్థానిక యువకులు ప్రతి ఏడాది సంక్రాంతికి ఇలాంటి ముగ్గుల పోటీలు నిర్వహించి ప్రోత్సహించిన యువకులను అభినందించారు. యువత ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

ఆలయమంతా మార్మోగిన శరణు ఘోష

అయ్యప్ప ఆలయంలో దర్శనమిస్తున్న మకర జ్యోతి

పెద్ద దోర్నాల టౌన్, జనవరి 15 (ఆంధ్రప్రభ): శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మకర సంక్రాంతి సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శబరిమలైలో ఏ విధంగా మకరజ్యోతి భక్తులకు దర్శనమిస్తుందో అలాగే అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం ఈ సందర్భంగా ఆలయ స్థల దాతలు బొగ్గరపు చంద్రశేఖర్(మణికంఠ.)బొగ్గరపు రమేష్. బొగ్గరపు శేషగిరి. ఆలయ అర్చకులు పి మల్లికార్జున శర్మ అయ్యప్ప స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శబరిమల మకర జ్యోతి భక్తులకు దర్శనం ఇచ్చిన అనంతరం శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలోకర్పూర మకర జ్యోతిని వెలిగించారు. అనంతరం ఆలయమంతా స్వామి శరణం అయ్యప్ప శరణం స్వామియే శరణమయ్యప్ప అంటూ శరణు ఘోష మారుమోగింది. ఆలయమంతా విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి గుడి చుట్టూ మూడుసార్లు తిరుగుతూ స్వామి శరణం అయ్యప్ప శరణం స్వామియే శరణం అయ్యప్ప భక్తులు పాటలు పాడుకుంటూ. అనంతరం టాక్టర్ పై ప్రతిష్టించి ప్రత్యేకంగా పూలమాలలతో అందంగా అలం కరించారు అనంతరం గ్రామ పూరవీధులలో ఊరేగింపుతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ గురు స్వాములు పొట్టి. సాంబ శివరావు. కమ్మ. వెంకటేశ్వర్లు అలియాస్ పెద్ద పండు. మాల ధార అయ్యప్ప స్వాములు 41 రోజులు పాటు నిష్ట నియమాలు పాటించి అనంతరం శబరిమల యాత్ర బయలుదేరారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రావిక్రింది. రామారావు. గురిజేపల్లి. శ్రీనివాసాచారి. బొగ్గరపు మణిశ్వర్ .చల్లా వెంకటసుబ్బారావు. చిట్యాల. వేణుగోపాల్ రెడ్డి. అయ్యప్పభక్తులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

స్నేహం విలువ చాటే "సృష్టిలో తీయనిది"

సంతనూతలపాడు, జనవరి 15(ఆంధ్రప్రభ): గొప్ప స్నేహం యొక్క విలువను డాక్టర్ నక్కా విజయరామరాజు గారి సృష్టిలో తీయనిది కథా సంపుటి తెలి య జేస్తుందని సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. జానుడి సెంటర్ ఫర్ లిటరేచర్ అండ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ విజయరామరాజు రచించిన సృష్టిలో తీయనిది కథా సంపుటి ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జానుడి సాహితీ సంస్థ డైరెక్టర్ నూకతోటి రవికుమార్ నేతృత్వం వహించగా సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్ పుస్తకాన్ని ఆవిష్కరించి తొలి ప్రతిని మాజీ వైస్ ఎంపీటీసీ, తెలుగుదేశం నాయకులు వెంకటేశ్వర రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనుషుల మధ్య ఉన్నతమైన మానవ సంబంధాలు కలిగి ఉంటే సమాజం ప్రశాంతంగా ఉంటుందని, డాక్టర్ విజయరామరాజు గారి కథల ఇతివృత్తాలు గొప్ప మానవీయతను చాటుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పేర్నమిట్ట అంబేద్కర్ స్మృతి వనం అధ్యక్షులు నూకతోటి రామారావు, కార్యదర్శి డోలా బుజ్జి, కార్యవర్గ సభ్యులు కైలా రామకృష్ణ జోగి వీరరాఘవులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కథా సంపుటిని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్, తదితరులు

వైభవంగా సీతారాముల తెప్పోత్సవం

తెప్పోత్సవంలో ఊరేగుతున్న స్వామి, అమ్మవార్లు

టంగుటూరు జనవరి 15(ఆంధ్రప్రభ): వైభవంగా టంగుటూరు లో సీతారాముల తెప్పోత్సవం నిర్వహించారు. స్థానిక పంచాయతీ కార్యాలయం సమీపంలో ఊర చెరువు లో సీతారాముల తెప్పోత్సవం కనుము పండుగ పురష్కరించుకుని బుధవారం వైభవంగా తెప్పోత్సవం నిర్వహించారు. ముందుగా ప్రముఖ పారిశ్రామికవేత్త మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు కొబ్బరికాయ కొట్టి సీతారాముల తెప్పోత్సవం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు మాట్లాడుతూ సీతారాముల ఆశీస్సులు తో టంగుటూరు అభివృద్ధి చెందుతుంది. సంక్రాంతి సంబరాలు ప్రతి ఏడాది మూడు రోజులు పాటు ఘనంగా నిర్వహించి కనుము పండుగ పురష్కరించుకుని సీతారాముల తెప్పోత్సవం నిర్వహించిడటం సంక్రాంతి సంబరాలు అనవాయితీ. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, టిడిపి మండల అధ్యక్షుడు కామని విజయకుమార్ , టంగుటూరు ఎస్ఐ నాగమల్లేశ్వర రావు పలువురు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు

భోగిపళ్లు కార్యక్రమంలో చిన్నారులు

మద్దిపాడు, జనవరి 15(ఆంధ్రప్రభ): భారతదేశంలో అతిపెద్దపండగ అయిన సంక్రాంతి పండగలో భాగంగా భోగి పర్వదినంరోజున చిన్నారి నాగరాజు రోహిత్ వర్మను రేగిపండ్లు, చెరకుముక్కలు, శనగలతో, నాణాలతో నెత్తిమీద చల్లి దీర్ఘాయిష్షు భవ అని తాత శివశంకరరావు, నానమ్మ వెంకటసూర్యకుమారి ఆశీర్వదించారు. ఐదుగురు ముత్తయిదువులతో చిన్నారి తలమీద రేగిపండ్లు వేసి వారి దీ వెనలను రోహిత్ వర్మకు అందించారు. చిన్నారులతో ఆ నందంగా పండగను పంచుకున్నారు. భోగిపండ్లు అంటే రేగిపండ్లు ఇది సూర్యునికి ప్రీతిపాత్రమైన పండగ, సూర్యుని రూపం, రంగు, తీరుకలిగిన రేగిపండ్లు, శనగ లతో నాణాలను కలిపి పిల్లల తలపై పోస్తారు. సూర్య భగ వానుని అనుగ్రహం పిల్లలపై ప్రసరించి ఆరోగ్యం కలగా లని, సకల దిష్టిలు తొలగాలని భోగిపండ్లు పోస్తారని శివశంకరరావు అన్నారు, ఈకార్యక్రమంలో నాగరాజు శ్రీమన్నారాయణ, సుకన్య ,మాధవరావు, సుశీల, భాగ్యలక్ష్మీ, సాంబశివరావు, సుబ్బులు పాల్గొన్నారు.

చిన్నారి రోహిత్‌కు భోగిపండ్లు పోస్తున్న కుటుంబసభ్యులు

డాక్టర్ వెంగయ్యకు ఘన సన్మానం

డాక్టర్ వెంగయ్యను సన్మానిస్తున్న ముస్లిం సోదరులు

సి యస్ పురం, జనవరి 15 (ఆంధ్రప్రభ) : మండల టిడిపి అధ్యక్షులు బొమ్మనబోయిన వెంగయ్య శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నుంచి డాక్టర్ పొందిన సందర్భంగా వెనుకబడిన మండలంలో డాక్టరేట్ పొందడం చాలా అభినందనీయమని సిఎస్ యస్ పురానికి చెందిన తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు డాక్టర్ వెంగయ్యను మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారికి పూల దండతో సత్కరించి , శాలువా కప్పి వెంగయ్యను ఘనంగా సత్కరించారు. సన్మానించిన మండల తెలుగుదేశం పార్టీ మండల మాజీ కోఆప్షన్ సభ్యులు పటాన్ నాయబ్ రసూల్, షేక్ హాజీ మలన్, షాను, పఠాన్ ఖాజా అబ్దుల్, మహబూబ్ ,షమీ, ఖాజా పీర్, సుభాని, తదితర నాయకులు పాల్గొన్నారు.

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025

సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే నిర్వబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 30 జనవరి, 2025న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

క్ర. సం.	శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరచిన తేది	చెల్లింపవలసిన మొత్తం
1.	పూణె తిలక్ రోడ్డు	104242510704	తిరుపతమ్మ టి సంగడాల	తండ్రి తిరుపతయ్య	గ్రామం రేగుల చిలక, చంద్రశేఖరపురం మండలం, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్ - 523112	22-05-2024	177,200.39
2.	జూబ్లీహిల్స్	103942512784	పృథ్వీ ఎస్ ఈశ్వర రావు	తండ్రి నాగరాజు	1-75, రామన్నపేట, వేటపాలెం, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్- 523187	27-08-2024	103,662.32

వేలం తేది : 30 జనవరి 2025న మ॥03.00గం॥లకు

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్